రామచంద్రపురంలో ఉద్యోగ భవన్ ప్రారంభం

ప్రారంభించిన మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపు మాపేందుకు చంద్రన్న ఉద్యోగ భవన్ కార్యాలయాన్ని ఆదివారం మంత్రి సుభాష్ ప్రారంభించారు. రాష్ట్రంలో తొలిసారిగా ఉద్యోగ భవన్ ను ఏర్పాటు చేశారు. సుమారు 35 కంపెనీలకు చెందిన హెచ్ఆర్‌లు ఈ ఉద్యోగ భవన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ కంపెనీల్లో పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాలు కల్పించే వివరాలు వెల్లడించారు. నిరుద్యోగులకు మేలు జరుగుతుందని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు. తొలిరోజే 35 కంపెనీ హెచ్ఆర్‌లు, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో లొల్ల లాకులు

- భారీ వాహనాలకు నిషేధం ఉన్న యదేచ్ఛగా రాకపోకలు
- పొంచి ఉన్న ప్రమాదం
- చోద్యం చూస్తున్న జలవనరుల శాఖ అధికారులు

నిషేధం ఉన్న లొల్లలాకులపై యదేచ్ఛగా భారీ వాహనాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ జిల్లాలోని 16 మండలాలలో రెండు లక్షల ఎకరాలకు సాగు నీరు, తాగునీరు అందించే లొల్లలాకుల భవిత ప్రశ్నార్థంగా మారింది. 1886 సంవత్సరంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించిన లాకులు శిథిల అవస్థకు చేరడంతో భారీ వాహనాలను నిషేధం విధించారు. దీంతో భారీ వాహనాలు ఆత్రేయపురం గ్రామం నుండి నుండి లొల్ల గ్రామం మీదుగా మళ్లిస్తున్నారు. ఆత్రేయపురం మండలంలోని పులిదిండి, ఆత్రేయపురం ఇసుక రీచ్ లలో తవ్వకాలు జరుగుతున్నాయి . ప్రతీ రోజు వందల లారీలు ఇసుక ఎగుమతులు జరగడంతో భారీ వాహనాలు ఇసుకలోడుతో లాకుల మీదుగా వెళుతున్న పట్టించుకున్న నాధుడే లేడు. ఇప్పటికే శిథిలావస్థకు చేరిన లొల్ల లాకులు శ్లాబ్ పెచ్చులు ఊడి ఊసలు బయటపడ్డాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. బొబ్బర్లంక మధ్య డెల్టా ప్రధాన కాలువ నుండి లొల్ల లాకులు వద్ద, ముక్తేశ్వరం, గన్నవరం, అమలాపురం కాలువల మీదుగా కోనసీమ జిల్లాలోని 16 మండలాలలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. లాకులను పునర్నిర్మించేందుకు రూ.77 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపించినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో కార్యరూపం దాల్చడం లేదు. దీంతో శిథిలావస్థకు చేరిన లాకుల ద్వారానే రైతులకు సాగునీటిని అందిస్తున్నారు. సుమారు 20 సంవత్సరాల నుంచి ఈ దుస్థితి ఏర్పడింది. దీంతో భారీ వాహనాలను వెళ్లకుండా జలవనుల శాఖ సిబ్బంది రాత్రి పగలు తేడా లేకుండా కాపలా ఉండేవారు ఇప్పుడు సిబ్బంది కొరత ఉండడంతో భారీ వాహనాలు లాకుల పై నుంచి యథేచ్ఛగా వెళ్తున్న వాటిని అడ్డుకునేవారు లేకపోవడంతో లారీలు దాటికి లాకులు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. కోనసీమ జిల్లాలోని 16 మండలాలలో రెండు లక్షల ఎకరాలు పైబడి రైతులు కాలువల ద్వారానే పంట పొలాలకు సాగునీరు పెట్టుకుంటున్నారు. ఈ లాకులపై భారీ వాహనాలకు వెళ్లకుండా నిషేధం ఉన్న మండలంలోని కొంతమంది నాయకులు జల వనరుల శాఖ సిబ్బందిని మభ్యపెట్టడం తో లాకులు పై నుంచి 10 టన్నుల నుంచి 20 టన్నుల ఇసుక లారీలు యదేచ్ఛగా వెళ్లడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు కలగజేసుకుని లాకుల నుంచి భారీ లోడుతో వాహనాలను వెళ్ళకుండా అడ్డుకట్ట వేయాలని మండలంలోని ఆయా గ్రామాల రైతులు కోరుకుంటున్నారు.

కాలువల నీటి ద్వారానే సాగు చేస్తున్నాం

లొల్లలాకుల ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్ కాలువ ద్వారా వరి పంట పొలాలకు సాగునీరు ద్వారానే సాగు చేస్తున్నాం లాకులు శిథిలవస్థకు చేరాయి.లాకులకు ఏదైనా ప్రమాదం వాటిల్లితే సాగునీరు అందక పంట పొలాలు బీడి భూములుగా మరి దుస్థితి ఏర్పడుతుంది.. లాకులపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలి.

- మోటూరి బాలాజీ, కౌలు రైతు, లొల్ల

ముమ్మరంగా వరి కోతలు

వరి కోతలు కోస్తున్న హార్వెస్టర్

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత వారం రోజులుగా అల్పపీడనం ధోని ప్రభావంతో కురిసిన అకాల వర్షాలతో దాళ్వా వరి కోతలు వాయిదా పడ్డాయి. ఆదివారం నుంచి వాతావరణం రైతులకు అనుకూలించడంతో పాటు ఎండలు బాగా కాయడంతో తిరిగి కోతలు ప్రారంభమయ్యాయి. హార్వెస్టర్ల సహాయంతో రైతులు పగలు, రాత్రి వరి కోతలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. పంటలు పూర్తిగా పండి కోతకు సిద్ధం కావడంతో వీలైనంత త్వరగా వరి కోతలు పూర్తి చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని రైతన్నలు భావిస్తున్నారు. దీనికి తోడు సాంప్రదాయ వరి కోతలకు స్వస్తి పలికి హార్వెస్టర్ల సహాయంతో వరి కోతల కొనసాగిస్తున్నారు. ఆధునిక యంత్రాలు సహాయంతో రోజుకి 20 ఎకరాలకు పైగా వరి కోతలు కోసేందుకు వీలుంటుంది. దీంతోపాటు వరి కోయడం, కుప్పలు వేయడం, నూర్పిడి వంటి సాంప్రదాయపనులకు సెలవిచ్చారు. హార్వెస్టర్ సాయంతో కోతకు వేయడంతో ఒకేసారి ధాన్యం రైతు చేతికి అందుతుంది. దీనిని ఆరబెట్టుకుని వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించే వీలుంటుంది. అందుకనే రైతులు మొత్తం హార్వెస్టర్ల సహాయంతోనే వరి కోతల కోసేందుకు సమాయత్తమయ్యారు. రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు 45 వేల హెక్టార్లలో వరి పండుతుంది. ఇ ప్పటికీ 25 శాతం వరి కోతలు పూర్తి కాగా, మరో 75 శాతం మే మొదటి వారానికి పూర్తవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణం అనుకూలిస్తే ఈ నెల 80 శాతం వరకు వరి కోతలు పూర్తయితయి అని రైతన్నలు అంచనా వేస్తున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక


ఈదరాడ హైస్కూల్లో 1995టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈదరాడ హైస్కూలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1995 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకుతెచ్చుకున్నారు. చదువులు నేర్పిన గురువులతో కలిసి నాటి మధురస్మృతులు గుర్తుచేసుకున్నారు. గురువుల చూపిన బాటలో నిలిచి నేడు ఉన్నత శిఖరాలకు చేరుకున్నామని అందుకు తామే నిదర్శనం అన్నారు ఆనాడు తమకు చదువులు నేర్పిన ఉపాధ్యాయులు కంచి సత్యనారాయణ, రాయుడు గంగాధరం, ఆరవ చిన్న, యాళ్ల చంటి, ప్రసాద్, హనీఫ్‌లను సత్కరించారు ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి సౌజన్య, ఎరుబండి లక్ష్మీనారాయణమ్మ, సుజాత, ఆకుల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈనెల 21 సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లోని గోదావరి భవన్‌లో నిర్వహిస్తారని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాస్థాయితోపాటు డివిజన్, మండలం,మున్సిపల్ స్థాయి లో కూడా ఈ కార్యక్రమం జరుగునని కలెక్టర్ పేర్కొన్నారు .డివిజన్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో జరుగుతాయని డివిజనల్ స్థాయి అధికారులు అందరూ సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయాలలో పాల్గొంటారన్నారు. మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహిస్తారని.. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారుల తో పాటు మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.

వైసిపి కో ఆర్డినేటర్ శ్రీకాంత్‌కు అభినందన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ గా నియమితులైన డాక్టర్ పినిపే శ్రీకాంత్ కు ఆదివారం పలువురు అభినందనలు తెలిపారు. ఎస్.యానాంకు చెందిన వైసిపి యువజన నాయకులు రేవు రాజేష్, గెడ్డం కిరణ్, ముత్తాబత్తుల సురేష్, జొన్నాడ మహాలక్ష్మి, మట్టా నాని, అంబటి శ్రీను,దారా చిన్న తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. యువ నాయకుడు డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైసిపి మరింత బలోపేతమవుతుందన్నారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేత

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఆదివారం యలమంచిలి వాసులు అందే వీర రాఘవులు, లక్ష్మీ సుజాత కుటుంబ సభ్యులు రూ.10,116 లు విరాళం అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు వేద ఆశ్వీరాదం అందజేసి స్వామివారి చిత్రపటం ప్రసాదము అందజేశారు.

ఆలయ నిర్మాణానికి ఎంఎల్ఎ భూమి పూజ

ప్రజాశక్తి - ఆలమూరు

మూలస్థాన అగ్రహారం మెయిన్ రోడ్లో గ్రామ పంచాయతీ దగ్గర ప్రధాన కాలువ వడ్డున ఉన్న శ్రీరామ, శ్రీవీరాంజనేయ స్వామి వార్ల ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు తమలంపూడి రామకృష్ణారెడ్డి, ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సంస్మరణ సభలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, యుటిఎఫ్ నాయకులు

కృష్ణంరాజు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

ఇటీవల మరణించిన రిటైర్డ్ ఉద్యోగి మండల యుటిఎఫ్ మాజీ అధ్యక్షులు పొత్తూరి కృష్ణంరాజు సేవలు చిరస్మరణీయమని యుటిఎఫ్ నాయకులు అన్నారు. కృష్ణంరాజు సంస్మరణ సభ ఆదివారం కేశనకుర్రుపాలెం వారి స్వగృహం నందు కుమార్తెలు, అలుళ్ల గుంటూరి లక్ష్మీ లావణ్యశ్రీ, తోటకూర ఉషశ్రీ, వీర వెంకట సత్యనారాయణ రాజు, విజయకుమార్ రాజు, కుటుంబ సభ్యుల సమక్షంలో వైకుంఠ సమారాధన ఘనంగా నిర్వహించారు. మండల యు.టి.ఎఫ్ అధ్యక్షులు అప్పాడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంస్మరణ సభలో పలువురువక్తలు మాట్లాడుతూ పొత్తూరి కృష్ణంరాజు యుటిఎఫ్ ఉద్యమంలో ఆయన చరిత్ర గురించి, ఆయన చేసిన సేవలను గురుంచి కొనియాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, కాకినాడ జిల్లా రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర్ వర్మ, జిల్లా ట్రెజరర్ సిహెచ్.కేశవరావు, జిల్లా కార్యదర్శి టి.దుర్గాప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి పడమటి ఏడుకొండలు, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రెడ్డి వీరస్వామి, కేసనకుర్తి సూర్యనారాయణ, కడలి సత్యనారాయణ, జనపల్లి సత్యనారాయణ, మండల జిల్లాల బాధ్యులు బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

డాక్టర్ మూర్తిని సత్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రతీ ఒక్కరూ పరిశుభ్రం గా ఉంటే ఆరోగ్య వంతం గా ఉండవచ్చని డాక్టర్ వివిఎస్ఎస్ఎన్. మూర్తి అన్నారు. ఆదివారం అమలాపురం మండలం ఇందుపల్లి గ్రామ శివారు భట్లపాలెం స్కూల్ వద్ద రోహిణి తల్లి పిల్లలు హాస్పిటల్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది విద్యార్థులు, చిన్నారుల కు వైద్య వరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చొల్లంగి శివాలినీ, అప్పాజీ డాక్టర్ మూర్తి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి కె.రాంబాబు,ఉప సర్పంచ్ ఉర్రింకి వీర వెంకట సత్య నారాయణ,స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర గౌడ్, వార్డు మెంబర్ బొంతు శ్రీను, బొంతు ప్రసాద్, పీహెచ్ సి సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

23న పదో తరగతి ఫలితాల విడుదల

ప్రజాశక్తి - అమలాపురం

23వ తేదీ బుధవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఈ నెల 23న విడుదల చేస్తారని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క ఫలితాలు లీప్ యాప్‌లో పాఠశాల వారీగా కూడా విడుదల చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

24 నుంచి సమ్మర్ బూట్ క్యాంప్

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ జిల్లా అటల్ సమ్మర్ బూట్ క్యాంప్ - 2025 ఈనెల 24, 25, 26 తేదీల్లో జడ్పిఉన్నత పాఠశాల పేరూరులో నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. శాస్త్రీయత, కృషి ఆధారిత బోధన వైపు మరొక ముందడుగు సమ్మర్ బూట్ క్యాంప్ ద్వారా వేస్తారన్నారు. ఈ మేరకు ఆది వారం ప్రచార పోస్టర్‌ను డిఇఒ సలీం బాషా, హబ్ స్కూల్ కోఆర్డినేటర్ పద్మావతి లు ఆవిష్కరించారు. జిల్లాలోని 45 అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను మరింత మెరుగుపరిచి, వచ్చే విద్యా సంవత్సరానికి సిద్ధం చేయడమేకాక, విద్యార్థులలో సృజనాత్మకతను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ క్యాంపులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ ఆదేశాలు ప్రకారం జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి శ్రీనివాస్ పర్యవేక్ష ణలో నిర్వహిస్తారన్నారు. ఈ శిక్షణ క్యాంప్‌లో జిల్లా నలు మూలల నుండి ఎంపికైన ఒక హబ్ పాఠశాలు, ఐదు స్పోక్ పాఠశాలల ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తారన్నారు. పతి స్పోక్ స్కూల్ నుండి ఒక ఉపాధ్యాయు డు, ఐదు మంది విద్యార్థు లు హబ్ స్కూల్ నుండి ఇద్దరు ఉపాధ్యాయులు, పది మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొంటార న్నారు. ఈ శిక్షణలో భా గంగా ప్రయోగశాలలో ఉన్న కాంపోనెంట్ల ఉప యోగం,వివిధ రకాల అటల్ ప్రాజెక్టుల రూపక ల్పన విద్యార్థులకు ఆవిష్కరణాత్మక ఆలోచనల అభివృద్ధి చేస్తారన్నారు. బూట్ క్యాంప్ ద్వారా ల్యాబ్ సామర్థ్యాలను విద్యా ప్రయోజనాల దిశగా మలచడం వంటి అంశాలు చర్చించబడతా యన్నారు.ఈ శిక్షణ బూట్ క్యాంప్‌కు పూణే నుండి విజ్ఞాన ఆశ్రమం ద్వారా ఒక నోడల్ టీచర్‌ను నియమిస్తారన్నారు. అలాగే, బివిసి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ శిక్షణకు సహకారం అందిస్తారన్నారు.ఇదే తరహాలో అనేక దశలలో ఇతర పాఠశాలలలో కూడా ఇటువంటి శిక్షణా క్యాంపులు నిర్వహించబడతాయని, అలాగే అటల్ ల్యాబ్స్ ఆధారిత బోధన విధానమే ఇకపై ప్రయో గశాల కేంద్రిత విద్యకు దారితీయనుందని డిఇఒ తెలి పారు.

జెఇఇ మెయిన్స్‌లో ఎడ్యుకేర్ విద్యార్థుల ప్రతిభ

జశ్వంత్

జితేంద్ర

ప్రజాశక్తి -మామిడికుదురు

క్రమశిక్షణ, కష్టపడే తత్వము, ఏదైనా సాధించాలనే పట్టుదల, ఉంటే విజయము వరిస్తుందని జెఇఇ మెయిన్స్ లో వరుసగా నాలుగవ సారి అత్యుత్తమ పరసం టైల్స్ సాధించి ఎడ్యుకేర్ విద్యాసంస్థ నిరూపించిందని అధినేత కోటిపల్లి మురార్జీ,డైరెక్టర్ సత్యవాణి లు ఆదివారం తెలిపారు. 2025 జెఇఇ మెయిన్ లో మొల్లేటి జశ్వంత్ సూర్య శ్రీనివాస్ 98.36 శాతం, ఇనుమర్తి జితేంద్ర నాగసాయి 94.5 శాతం, చెక్క సాకేత వర్మ 93%, రిషిత 92.1% పర్సన్ టైల్స్ సాధించారన్నారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.

ఉత్తమ ర్యాంకు సాధించిన వినోద్‌కు సత్కారం

వినోద్, తల్లిదండ్రులను సత్కరిస్తున్న డిటిఒ

ఆలమూరు: ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిష్టాత్మకమైన జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ఆలిండియా 374వ ర్యాంకు సాధించిన మండలంలోని చెముడు లంకకి చెందిన అడపా వీర వినోద్‌ను జిల్లా రవాణా శాఖ అధికారి(డిటిఒ) శ్రీనివాస్ సత్కరించారు. పేదింట జన్మించి ఇంత అద్భుతమైన ఫలితాలు సాధించారని పత్రికల్లో చూసిన డిటిఒ ఆదివారం చెముడులంక ఆ విద్యార్థి ఇంటికి వచ్చారు. విద్యార్థి వినోద్ తో పాటు తల్లిదండ్రులు గోవిందు, నాగదేవిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ఎంతో అభినందనీయన్నారు. మేధావులంతా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్నారన్నారు. ఉన్నత చదువులు చదివే పేదింటి చిన్నారులంటే తనకెంతో ఇష్టమని అందుకునే అభినందించడానికి స్వయంగా వచ్చినట్లు డిటిఒ శ్రీనివాస్ తెలిపారు.

ఘనంగా సిఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో సిఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

మామిడికుదురు: సిఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకను పురస్కరించుకుని పాశర్లపూడి టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రములు అందజేశారుఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జడ్పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు,మండల టిడిపి అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, పెదపట్నం లంక సర్పంచ్ సుందరనేడి రాజేష్ కుమార్, గంధం భాస్కరరావు, పెద్దబ్బులు, కుంపట్ల మల్లికార్జునరావు, చుట్టగుల్ల కిశోర్ తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** సిఎం చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ శ్రేణులు అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్, కె. పెదపూడి, పుల్లేటికుర్రు, మండల పలు గ్రామాలలో ఆదివారం కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. పి.గన్నవరం నియోజకవర్గం టిడిపి కో కన్వినర్ డి.వి.వి.సత్యనారాయణ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, టిడిపి క్లస్టర్ ఇన్ చార్జ్ గణపతి వీర రాఘవులు, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు డి శ్రీనురాజు, జనసేన అధ్యక్షులు డి.సాయికష్ణ, నాగాబత్తుల సుబ్బారావు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల కేంద్రమైన ఆలమూరు, పెదపళ్ళలో చంద్రబాబు పుట్టినరోజువేడుకలు నిర్వహించారు. కూటమి మండల నాయకుల చొప్పెల్ల, మడికి, జొన్నాడ, చెముడులంక సెంటర్లో గల ఎన్‌టిఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు వారంతా పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కేక్ లు కట్ చేశారు. అనంతరం బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు గోలకోటి దొరబాబు ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో చెల్లి అశోక్, గుత్తుల సాయి, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణకుమార్, దాట్ల బాబు,చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, యళ్ల ఉదయ్, దంగేటి శ్రీనివాస్, మట్ట సత్తిబాబు, విళ్ల వీరస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** మండలంలోని నేదునూరు గ్రామంలో జిల్లా ఎస్సీ సెల్ మోత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కళ్లేపల్లి సుబ్బరాజు, ఇండుగుల వెంకట్రామయ్య, నేదునూరు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు తమ్మన శ్రీనివాస్, గ్రామ టీడీపీ నాయకులు నాగవరపు గంగాధర్, ఐటిడిపి కాగిత వీర వెంకట సత్యనారాయణ, పినిపే ప్రభుదాస్, నీటి సంఘం డైరెక్ట్ చిలువూరి విశ్వనాథ రాజు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** గొల్లవిల్లి సెంటర్లో ఎన్ టి ఆర్ విగ్రహ వద్ద టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. పుట్టినరోజు కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగ రత్నకుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చీకట్ల ఏసుబాబు, నాయకులు అడబాల సత్యనారాయణ రవణం మధు,మల్లాడి వెంకటరమణ,పెయ్యల దుర్గారావు,పెమ్మిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **కె.గంగవరం:** కె గంగవరం మండలంలో బస్టాండ్ వద్ద టిడిపి నాయకులు రేవు శీను ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా కుందూరు లోని జ్యోతి వృద్ధాశ్రమం లో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నేమాని అబ్బు, అల్లూరి దొరబాబు, నేమాని సత్తిబాబు, పేరబతుల నాగేశ్వరరావు, పెంటపాటి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో చీరలు, పండ్లు పంపిణీ చేస్తున్న రేవు శ్రీను తదితరులు

మండపేటలో మెగా రక్తదాన శిబిరం

మండపేట: భవిష్యత్ తరాల కోసం నిరంతరం ఆలోచించే గొప్ప దార్శనికుడు చంద్రబాబు నాయుడు అని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సిఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మండపేట సూర్య కన్వెన్షన్ లో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం కూటమి నాయకులు తో కలిసి పుట్టిన రోజు కేక్ ను కట్ చేశారు. నియోజకవర్గ నలుమూలల నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు చేరుకొని సుమారు 450 మంది రక్త దానం చేశారు. రక్తదాతలకు ఎంఎల్ఎ అభినందనలు తెలిపి సర్టిఫికెట్లు అందజేశారు. రాజమహేంద్రవరం ఎన్‌టిఆర్ ట్రస్ట్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్, సిబ్బంది ఈ శిబిరంలో సేవలు అందించారు..

మండపేటలో రక్తదాన శిబిరం

ఒకే కుటుంబం నుంచి ఐదుగురు రక్తదానం

మండపేట మండలం పాలతోడు గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనుబాబు, అతని కుమారుడు మందపల్లి ఆకాష్, కుమార్తె మందపల్లి అమత, సోదరులు మందపల్లి గంగాధర్, మందపల్లి మధుసూదన్‌రావు రక్త దానం చేసి టిడిపి, చంద్రబాబు మీద తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

నేరాలు ఘోరాలు

రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని వేణుగోపాలస్వామి గుడి వీధి ప్రాంతానికి చెందిన పురోహితుడు వి.లక్ష్మీవెంకటేశ్వరశర్మ (30) రైలు కిందపడి మృతి చెందాడు. శనివారం కోనసీమ జిల్లా వాడపల్లిలోని వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. అనంతరం కొంతసేపు ఫోన్ మాట్లాడిన వెంకటేశ్వర శర్మ బయటకు వెళ్ళి తిరిగిరాలేదు. ఇంతలో స్థానిక గోర్స రైల్వే గేటు సమీపంలో అతని మృతదేహాన్ని గుర్తించిన ఓ వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. తొలుత రైల్వే పోలీసులు గుర్తు తెలియని మతదేహంగా కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు సామర్లకోట రైల్వే పోలీసులను సంప్రదించడంతో మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడికి ఆదివారం నిశ్చితార్థం జరగాల్సి ఉందని స్థానికులు చెప్పారు.

నగల చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

మోర్త గ్రామంలో శనివారం అర్ధరాత్రి సుమారు ఆరు కాసుల బంగారు నగలు చోరీకి గురైనట్లు ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి తెలిపిన వివరాల ప్రకారం.. మోర్త గ్రామానికి చెందిన పోతాప్రగడ సూర్యకుమారి నివాసంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ఆమె నిద్రిస్తున్న బెడ్ రూమ్‌లో తల దిండు కింద ఉంచిన ఆరు కాసుల రెండు పేటల బంగారు గొలుసు చోరీకి గురైనట్లు ఎస్ఐ తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిలిచిపోయిన నిర్మాణ పనులు

రైతు బజార్ ఏర్పాటు ఎప్పుడో..!

-నిలిచిపోయిన నిర్మాణ పనులు
-పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - కడియం

'స్థల సేకరణ పూర్తియింది. నిధులు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించారు. కానీ కడియంలో రైతు బజార్ ఏర్పాటు ఎప్పుడో జరుగుతుందో తెలియడం లేదు. పనులు ముందుకు సాగకపోవడానికి నాయకుల నిర్లక్ష్యమే కారణమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

కడియం గ్రామస్తులతోపాటు, మండల ప్రజలంతా సుదీర్ఘ కాలంగా రైతు బజార్ కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రధాన కాలువకు ఆనుకుని ఆర్ అండ్ బి, ఇరిగేషన్‌కి సంబంధించిన సర్వే నెం.454లో సుమారు 51 సెంట్లు భూమిని రైతు బజార్ కోసం అధికారులు గుర్తించారు. రైతు బజార్ నిర్మాణానికి అవసరమైన నిధులు రూ.62 లక్షలు మంజూరు అయ్యాయి. అయితే నిర్దేశించిన స్థలంలోని ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడంతో నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడింది. ఎట్టకేలకు సార్వత్రిక ఎన్నికల ముందు నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోయింది. కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టింది. దీంతో సంబంధిత రైతు బజార్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రైతు బజార్ నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను భద్రపర్చుకునేందుకు గుత్తేదారుడు ఏర్పాటు చేసిన తాత్కాలిక రేకులు షెడ్డును కూల్చేశారు. న్యాయస్థానం ఉత్తర్వులు మేరకు తొలగింపబడ్డ గత ఆక్రమణదారుడు యథా స్థానంలో కూటమి నాయకులు అండతో మళ్లీ పాగా వేసేచాడు. దీనితో రైతు బజార్ నిర్మాణంపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతు బజార్ నిర్మాణపు పనులు శాశ్వతంగా నిలిచిపోయాయని, నాయకులు ఎన్నికలు సమయంలోనే రాజకీయాలు చేయాలి తప్పా.... గ్రామాభివృద్ధిలో మేమంతా ఒకటే అంటూ ప్రగతి పథంలో నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

చెక్ పోస్టుల్లో డిజిటల్ వసూళ్లు

మార్కెటింగ్ శాఖ ఎడి ఎం.సునీల్ వినయ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పన్నుల వసూళ్లను (ఆశీలు) ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో తీసుకురానున్నట్లు ఆ శాఖ ఎడి ఎం.సునీల్‌వినయ్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ జి.ప్రశాంతి ఆదేశాలతో ఇప్పటికే పంచాయతీలలో డిజిటల్ వసూళ్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. తాజాగా మార్కెటింగ్ శాఖలోనూ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ప్రజాశక్తి ఆయనను పలకరించింది. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలు మాటల్లోనే...

మార్కెటింగ్ శాఖ సేవలు మరింత సులభతరం

రైతులు పండించిన పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లేటప్పుడు, సరుకు రవాణా ఆధారంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆర్థిక వ్యవస్థకు గాడిలో పెట్టేందుకు డిజిటల్ సేవలు విధానంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తూర్పు గోదావరి జిల్లాలో 12 ఎఎంసి చెక్ పోస్టులు ఉన్నాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించే చెక్ పోస్ట్‌ల వద్ద 'ఈ పోస్' యంత్రాలను ఏర్పాటు చేసి ఆశీలు వసూళ్లు పూర్తి స్థాయిలో డిజిటల్ విధా నంలో అందుబాటులోకి తీసుకురానున్నాము. రానున్న మూడు, నాలుగు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి.

రాష్ట్రంలోనే తొలిసారిగా పైలట్ ప్రాజెక్టు

రాష్ట్రంలోనే ఈ తరహాలో తొలిసారిగా తూర్పు గోదావరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నాము. ఇక్కడి ఫలితాలు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలోని అన్ని చెక్ పోస్ట్‌ల వద్ద తగిన సంఖ్యలో ఆయా ఈ పోస్ పరికరాలు ఏర్పాటు చేయనున్నాము. సెస్ వసూళ్లను నగదు రూపంలో కాకుండా డిజిటల్ పేమెంట్ ప్రక్రియను చేపట్టి ఒకే సారి ప్రారంభించనున్నాము. **నగదు చెల్లింపులలో పారదర్శకత**

ఆర్థిక పరమైన లావాదేవీల్లో అక్రమాలకు అవకాశం లేకుండా ఈమేరకు ప్రతిపాదన చేయడం జరిగింది. డిజిటల్ నగదు చెల్లింపులన్నీ నేరుగా ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరుగుతుంది. అందువల్ల టోల్ గేట్ వద్ద ఆర్థిక అక్రమాలకి చెక్ పెట్టడం సాధ్యం అవుతుంది. తీసుకుని వెళుతున్న సరుకు, వాటి వివరాలు అనుగుణంగా ఆశీలు విధించి, వాటిని డేటా ఎంట్రీ చేయడం ద్వారా ఈ పోస్ పరికరానికి డిజిటల్ స్లిప్ వొచ్చేలా సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం చేయనున్నాము.

12 చెక్‌పోస్టులలోనూ డిజిటల్ చెల్లింపులు

బిక్కవోలు, కాతేరు, కొవ్వూరు, సీతంపేట, యర్నగూడెం, గోపాలపురం, నల్లజర్ల, పెరవలి, నిడదవోలు రాజానగరం, సీతానగరం , కోరుకొండ చెక్ పోస్ట్‌ల వద్ద డిజిటల్ విధానాన్ని తీసుకురానున్నాము.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రతి ఒక్కరు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలని అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఒ ఎం.శ్రీహరిజగన్నాథ్ అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా అగ్నిమాపక కేంద్రం వద్ద అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలో, పని ప్రదేశాలలో, విద్యాలయాలలో అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటిలో గ్యాస్ వినియోగంపై జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్యాస్ వల్ల అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఆర్పటంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్‌లు పిఆర్ఆర్.ప్రసాద్, కెవివి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణదొర, ఎన్.గీతాప్రసాద్, వై.వీరబాబు, జి దుర్గాప్రసాద్, డిఒపిలు, ఎఫ్ఎంలు పాల్గొన్నారు.

గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన

ప్రజాశక్తి - కరప

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన ఉంటుందని ఉపాధ్యాయులు అన్నారు. ఆదివారం మండలంలోని జె.భావారం గ్రామంలో సర్పంచ్ కె.నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవి జ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమ విద్యను అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాఖ వంశీ, ఎం.నాగేంద్ర, గుణ్ణం శ్రీను, కరెడ్ల లోవ, బుంగ బాబి పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

కేకను కట్ చేస్తున్న సూరిబాబు

టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సాగిరాజు సూరిబాబురాజు ఆధ్వర్యంలో ఆదివారం సిఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు కేకును కట్ చేశారు. పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంటేశ్వర్‌రావు, తెలుగుయువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్, నీటి సంఘం అధ్యక్షులు రాయపురెడ్డి స్వామినాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు పిన్నమరాజు శివ, జనసేన నాయకులు దేవు రాంబాబు, టిడిపి నాయకులు పెన్మెత్స శరత్, దాట్ల సతీష్ రాజు, టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ బొంతు శ్రీరాములు, పలువురు పాల్గొన్నారు.

నేడు పౌష్టికాహారంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం స్థానిక అంబేద్కర్ భవనంలో పెద్దాపురం, సామర్లకోట అర్బన్ మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ జి.ఉష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఎంపిపి పెంకే సత్యవతి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తామని తెలిపారు.

పెట్రేగిపోతున్న మాఫియా

ప్రజాశక్తి - కడియం

మండలంలో పలు రకాల మాఫియా గ్యాంగులు పెట్రేగిపోతున్నారు. మండలంలో గ్రావెల్, ఇసుక, నల్ల మట్టి తవ్వకాల ద్వారా అక్రమాలకు పాల్పడుతున్న మాఫియా గ్యాంగ్ తాజాగా ప్రభుత్వ కాలువగట్ల మీద పడ్డారు. కాలువ గట్లను యంత్ర పరికరాలతో తవ్వేస్తూ మట్టిని వాహనాల ద్వారా తరలించుకుపోతున్నారు. మట్టి తవ్వకాల్లో అడ్డొచ్చిన చెట్లను, భారీ వృక్షాలను తెగ నరికి వాహనాల్లో తరలించుకుపోయి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే కొందరు నర్సరీలు సాగు పేరుతో రోడ్డు మార్జిన్లు మట్టిని తవ్వేస్తూ అడ్డువచ్చిన చెట్లను తొలగించేస్తున్నారు.

గత ఏడాది కడియం ఆవ మురుగు కాలువ ఆధునికీకరణ పనుల్లో భాగంగా మట్టి తవ్వకాలు చేపట్టి గట్లను పటిష్టం చేశారు. సుమారు 8.4 కిలోమీటర్ల గల మీడియం కాలువ పనులకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫండ్ (ఎన్‌సిఎఫ్) నుంచి సుమారు రూ.19.53 లక్షల నిధులు వెచ్చించారు. అలాగే స్థానిక పరిశ్రమల నుంచి కొందరు నాయకులు రైతుల ముసుగులో మురుగు కాలువ పూడికతీత, అభివృద్ధి అంటూ అధిక మొత్తంలో నిధులు సేకరించి స్వాహా చేసినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం మురుగు కాలువ తవ్వి గట్లపై ఎత్తుగా వేసిన మట్టి మీద పడ్డారు. మండలానికి చెందిన మట్టి మాఫియా ముఠా సుమారు కిలోమీటరు మేర గట్టును తవ్వి మట్టిని తరలించుకుపోయారు. ఇక చెట్లు విషయానికొస్తే పట్టపగలు ప్రధాన రహదారులు, కాలువగట్లు వెంబడి నరికేస్తూ తరలించుకుపోతున్నారు. స్థానిక, సమీప రైతులు కళ్లుగప్పి తవ్వకాలను రాత్రులు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి తరలింపు సమయాల్లో అవసరం మేరకు స్థానిక ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నాయకుల పేర్లతో పాటు అప్పుడప్పుడు అధికారుల పేర్లు కూడా వాడేస్తున్నారు. చెట్లను, కాలువ గట్లను రక్షించాల్సిన సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, డ్రెయినేజీ బోర్డు అధికారులు, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోవడం వల్లే ఈ మాఫియా పెట్రేగిపోతున్నారని పలువురు రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అలాగే అధికారుల సమన్వయ లోపం, అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులు దందాలు కొనసాగిస్తున్నారని మరికొందరు ఆరోపిస్తున్నారు.

కాలువ గట్టును తవ్వి మట్టిని తరలించుకుపోయిన వైనం

మోడుగా మారిన భారీ వృక్షం

దీనిపై సంబంధిత డ్రెయినేజీ విభాగం ఎఇఇ వివరణ కోరగా గట్టు మట్టిని తవ్వి అక్రమంగా తరలించుకుపోతున్న విషయం తన దృష్టికి వచ్చిందని, దీనిపై తహశీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సిబ్బందిని అప్రమత్తం చేస్తామని, తాను కూడా తరచూ పర్యవేక్షిస్తానన్నారు. అలాగే స్థానిక రైతులు, వివిధ విభాగాల సిబ్బంది కూడా తమకు సహకరించాలని కోరారు.

అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

మరిడమ్మ ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఆదివారం దాతల సాయంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెపా్రు.ఈ కార్యక్రమంలో పూజారి ఐవి.ప్రసాద్‌శర్మ, వేద పండితులు ఎన్‌వి.అవధాని, శంకర్, ఆసాదులు రాయి నాని, రామచంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పవర్ టిల్లర్ల పంపిణీ

ప్రజాశక్తి - కాజులూరు

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో సోమవారం మండలం రైతులకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదగా రాయితీపై పవర్ టిల్లర్లను అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో లబ్ధిదారులకు టిల్లర్లతోపాటు, స్ప్రేయర్లు అందజేస్తామని అన్నారు.

నూకాలమ్మ జాతరకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలో 45 రోజులపాటు జరిగే నూకాలమ్మ జాతరకు ఆదివారం యాత్రికులు పోటెత్తారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సౌజన్య ఆధ్వర్యంలో యాత్రికులకు ఇబ్బందులు లేకుండా దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యాత్రికులకు మజ్జిగ, పిల్లలకు పాలు పంపిణీ చేశారు. సిఐ విజయశంకర్, ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గంటా రామస్వామి, రెడ్డి బాబులు, ఊటా రాజబాబు, గవరసాన రాజశేఖర్ పాల్గొన్నారు.

పోతురాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పొన్నాడ సతీష్

పోతురాజు కుటుంబానికి పొన్నాడ పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానాంకు చెందిన మత్స్యకార నాయకుడు లంకే పోతురాజు ఇటీవల మృతి చెందారు.ఆ కుటుంబాన్ని ఆదివారం ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ పరామర్శించారు. పోతురాజు చిత్రపటానికి మాజీ ఎంఎల్ఎ సతీష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోతురాజు సోదరులు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకే భీమరాజు, శ్రీను, కుటుంబ సభ్యులను సతీష్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

మొగలికుదురులో లక్ష రుద్రాక్ష అర్చన

ప్రజాశక్తి - మామిడికుదురు

మొగలికుదురు (జగ్గన్నపేట)లో కొలువుతీరిన శ్రీ భద్ర కాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో కారుపర్తి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో లక్ష రుద్రాక్షణ, రుద్ర హోమం, అమ్మవారికి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. యాత్రికులు పాల్గొని పూజలు నిర్వహించి అర్చకులచే వేద ఆశీర్వాదం అందుకున్నారు.

మండలంలో ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు మండల పరిధిలో 18 గ్రామాలలో చర్చి లలో ప్రత్యేక ప్రార్ధనలు, సందేశాలు వినిపించి ఈస్టర్ పండుగను ఆదివారం క్రైస్తవులు ఘనం గా జరుపుకున్నారు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ప్రార్ధనలు చేశారు అన్ని చర్చిలలో అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమంలోపాస్టర్ లు ఇంటి రాజేష్ బాబు గుర్రం జయకుమార్ పి ప్రభుదాసు, పడమట రాజు తదితరులు పాల్గొన్నారు

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సుప్రియ

ఆమ్లాల ప్రభావంతో దంతాలకు హాని

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఉదర కోశంలో అనేక ఆమ్లాలు ఉత్పత్తి అయ్యి నోటిలోకి వస్తాయని దీనివల్ల దంతాలు దెబ్బతినే అవకాశం ఉందని ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ కెబి.సుప్రియ అన్నారు. ఆదివారం స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దంతాలలో డెంటిన్ అనే సున్నితమైన భాగం ఉంటుందని, అది దెబ్బతిన్నప్పుడు దంతాలలో రంధ్రాలు పడతాయని అన్నారు. దీనివల్ల వేడి, చల్లని, తీపి పదార్థాలు తీసుకున్నప్పుడు బాధ కలుగుతుందన్నారు. దంతాలు గార పట్టడంతో పాటు పంటి మీద పింగాణీ పొర దెబ్బతింటుందని అన్నారు. శీతల పానీయాల వల్ల కూడా దంతాలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రత్నప్రసాద్, దాసరి శ్రీధర్ పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా ఇటుక బట్టీలు

-అనుమతులు లేకుండానే నిర్వహణ
-కన్నెత్తి చూడని యంత్రాంగం

ప్రజాశక్తి - సీతానగరం

భవన నిర్మాణాలు జోరందుకోవడంతో మండలంలోని ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలను కొనసాగిస్తూ బట్టీల యాజమానులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మండలంలోని సుమారు 20 పైగానే ఇటుక బట్టీలు ఉన్నాయి. మండలంలోని రఘుదేవపురం, కాటవరం, బొబ్బిలంక, సింగవరం తదితర గ్రామాల్లో ఇటుక బట్టీలకు చెందిన వ్యాపారులు వ్యవసాయ భూమిని లీజుకు తీసుకొని కొనసాగిస్తున్నారు. ఇటుక బట్టీల ఏర్పాటుకు ఆయా గ్రామ పంచాయతీలతో పాటు రెవెన్యూ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు తప్పకుండా తీసుకోవాలి. కానీ కొందరు వ్యాపారులు మాత్రం నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలు విన్పిస్తున్నాయి. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా లంక భూముల్లోనూ బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే పంచాయతీ అనుమతులు తప్పనిసరి. చట్టాలనూ ఉల్లంఘిస్తూ చెరువులు, లంక భూముల నుంచి మట్టిని తరలిస్తూ ఇటుకల తయారీకి వినియోగిస్తున్నారు.

మండలంలోని సింగవరం, కాటవరం, రఘుదేవపురం రవీంద్ర కాలనీ, కాటవరం, ములకల్లంక వంటి ప్రాంతాల్లో రహదారుల పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలికి బూడిద ఎగిరి వచ్చి కండ్లల్లో పడడం, ఇటుకు బట్టీల నుంచి వెలువడుతున్న పొగతో రోడ్డు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, మండల ప్రజలు కోరుతున్నారు.

అనుమతులు లేని వాటికి నోటీసులు జారీ

రఘుదేవపురం గ్రామ పంచాయతీలో ఏడు ఇటుక బట్టీల నిర్వాహకులైన యనమదల రామకృష్ణ, సిద్దా వెంకటేశ్వరావు, యలమాటి సత్యేంద్ర, దంగేటి సుబ్రహ్మణ్యం, గుడపాటి వీర్రాజు, సిద్దా అప్పారావు, వి.దుర్గారావులకు అనుమతులు లేకుండా ఇటుకబట్టీలు నిర్వహించడంపై జనవరిలో నోటీసు జారీ చేయుట జరిగింది. బట్టీల నిర్వాహకుల నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో ఇటుక బట్టీ నిర్వహణకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పోలుషన్ కంట్రోలు బోర్డు, రెవెన్యూ, పంచాయతీల నుంచి అనుమతి పొందాల్సివుంది. నోటీసు అందిన 7 రోజుల్లో అనుమతి పత్రాలు అందించాలని, 2వ నోటీసు జారీచేయడం కూడా జరిగింది. కానీ నేటివరకు అనుమతులకొరకు ప్రతిపాదనలు సంభందిత అధికారులకు పంపకపోవడం విశేషం.

ఇటుక బట్టీల నుంచి విడుదల అవుతున్న పొగ

ఇటుక బట్టీల నిర్వాహణపై చర్యలు

గడువులోగా ఎటువంటి సమాధానం ఇవ్వని ఇటుక బట్టీల యజమానులపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి మూర్తి వెల్లడించారు. అయితే ఇప్పటికే సంబంధిత ఇటుక బట్టీల యజమానులకు ఇచ్చిన నోటీసులకు మాత్రం వారి నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడం విశేషం. ఇటుకబట్టీలు అనధికారికంగా నిర్వహిస్తున్నట్లు భావించి ఇచ్చిన నోటీసులకు 5 రోజుల్లోగా సమాధానం ఇవ్వని పక్షంలో సంబంధిత బట్టీలను పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేదిపాలెం గ్రామ కాపురస్తులు కంతేటి వెంకటపతిరాజు గారి భార్య రాధాకుమారి గారి సంజాయిషీ ప్రకారం ఈ పబ్లిక్ నోటీసు ప్రకటించడమైనది.

నా క్లయింట్ **ది.25.07.2007** సం.రం. తేదీని వుయ్యూరి వారి మెరక గ్రామ పంచాయితీ, వుయ్యూరివారిమెరక, అంతర్వేదిపాలెం గ్రామంలో రి.స. **నెం.638/1రులో ఎ.0.05 1/2ట్లు** అనగా **266.2** చ.గల స్థలము వేగేశ్న వెంకట సత్య సూర్యనారాయణ రాజు గారి వద్ద రిజిష్టర్డు దస్తావేజు **నెం.1574/2007రుగా** క్రయంపొంది, స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించుచున్నారు. సదరు వేగేశ్న వెంకట సత్య సూర్యనారాయణ రాజు గారు సదరు ఆస్థిని కంతేటి సుభద్రాయమ్మ గారి వద్ద ది.28-04-2007 సం.రం. తేదీని దస్తావేజు **నెం.940/2007రు** ఎస్.ఆర్.ఒ. మలికిపురం గా క్రయంపొంది పైవిధముగా నా క్లయింట్‌కు విక్రయించినారు.

నా క్లయింట్ ది.15-03-2025 సం.రం. తేదీని పై ఒరిజినల్ దస్తావేజులు ఫొటోస్టాట్ కాపీలు తీయించు నిమిత్తం వారి ఇంటివద్ద నుండి సఖినేటిపల్లి వెళ్ళుచుండగా, ఒరిజినల్ లింకు దస్తావేజు **నెం.940/2007రు,** తేదీ **28-04-2007** పోయినది. ఆమె వెతికిననూ ప్రయోజనము లేకపోయినది.

అందుచే సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు ఎవరి వద్దనైనను ఉన్నను/సదరు దస్తావేజు ద్వారా సదరాస్థిపై హక్కు గాని/అభ్యంతరములు గాని ఉన్నచో వారు ఈ పబ్లిక్ నోటీసు తేదీనుండి 7 రోజులలోపుగా ఈ దిగువ తెలియజేసిన వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల నా క్లయింట్ ఆస్థిపై ఎవరికి ఎటువంటి హక్కులు గాని/అభ్యంతరములు గాని లేవనియు మరియు నా క్లయింట్ సదరాస్థికి సంపూర్ణ హక్కుదారుగా భావించబడునని తెలియ జేయడమైనది.

ఆర్. దేవ దీవెన,
న్యాయవాది, అమలాపురం,
సెల్ నెం.6300271006.

లింక్ దస్తావేజు పోయినది

నా క్లయింటు **మేడిద శివ కళ్యాణి,** D/o. ఆదినారాయణ, డో.నెం. 23-15-3/1, సుభాష్ నగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా క్లయింటు యొక్క **ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం. 1218/2004, Dt. 25-3-2004,** రాజానగరం సబ్ రిజిష్టర్ గారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ లింక్ దస్తావేజు **ది. 10-4-2025వ తేదీన** నా క్లయింటు తన ఇంటి నుండి రాజమండ్రి ప్రకాష్‌నగర్ వద్ద జిరాక్స్‌కు వెళ్ళుచుండగా ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వద్ద పడిపోయినది. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

దాసరి సంజయ్ గుప్త, అడ్వకేట్
డో.నెం. 9-25-8, గుండువారి వీధి
రాజమండ్రి, సెల్: 9391473714

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామం మెయిన్ రోడ్డ్ వీధి కాపురస్తులు మేడపాటి లక్ష్మి గారి అయిన డోర్ నెం.3-299 యావన్మందకి తెలియజేయునది ఏమనగా, నా యొక్క పాస్‌పోర్ట్ నెంబర్ **Y 360323** తేది. **20-04-2014** కలది **24-03-2025** తేదీన మా ఇంటి నుండి జగ్గంపేట సెంటర్లో గల జిరాక్స్ షాపురనకు వెల్లుచుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావునా ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

మేడపాటి లక్ష్మి, W/0.తాతీలు,
డోర్ నెం.3-299,మెయిన్ రోడ్డ్ వీధి,జగ్గంపేట
జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా,
సెల్ నెం.6301164811